క్లుప్తంగా

మంత్రి అడ్లూరిని కలిసిన ఎస్పీ



మంత్రికి బొకే ఇస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాలక్రైం: మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి మొదటిసారి ధర్మపురికి వచ్చిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఎస్పీ అశోక్‌కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించారు.

తప్పిన ప్రమాదం



రాయికల్: రాయికల్ మండలం మూటపల్లి–కొత్తపేట గ్రామాలమధ్య ఉన్న తాళ్ల ఒర్ర కల్వర్టుపై నుంచి స్కార్పియో కారు బోల్తాపడింది. మంగళవారం మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో ఓ శుభకార్యానికి ఆసిఫాబాద్‌కు చెందిన ముగ్గురు స్కార్పియో కారులో వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు కల్వర్టులోకి దూసి కెళ్లింది. స్థానికులు గమనించి క్రెయిన్ సహాయంతో వాహనాన్ని తీయగా, కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు క్షేమంగా బయటపడ్డారు.

పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఇబ్రహీంపట్నం : పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంఈవో బండారి మధు సూచించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు పుస్తకాలతో పాటు యూనిఫామ్స్ అందించాలన్నారు.

మెనూప్రకారం భోజనం అందించాలి

కథలాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని ఎంఈవో లోకిని శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం కథలాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆవరణ, తరగతిగదులు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

మెనూ తప్పనిసరి..

కోరుట్ల: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ తప్పకుండా పాటించాలని ఎంఈవో నరేశం అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి

బుగ్గారం: మధ్యాహ్న భోజన నిర్వాహకులు శుభ్రత పాటించాలని మండల ఎంఈవో వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానుండగా మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు సమావేశం నిర్వహించారు. సర్కారు బడుల్లో విద్యార్థుల నమోదు పెరిగేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, ప్రకాశ్, సీఆర్‌పీ పురుషోత్తం పాల్గొన్నారు.

సర్కార్ స్కూళ్లలోనే చేర్పించండి

కోరుట్లరూరల్: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఎంఈవో నరేశం, ఉపాధ్యాయులు కోరారు. నాగులపేటలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్‌ఎం నల్ల శంకర్, ఉపాధ్యాయులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బలోపేతానికి కృషి చేయాలి

మల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని ఎంఈవో దామోదర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్ల శిక్షణ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో కలిసి ఆయన పాల్గొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం చంద్రమోహన్‌రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి: మండలకేంద్రానికి చెందిన పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. మర్రిపెల్లి లింగం గౌడ్‌కు రూ.16,500, అర్కురి సంజనకు రూ.15 వేలు, గోపు రాజుకు రూ. 60 వేలు, పెద్దవేన్ని రాజేశ్ రూ.29,వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చేపూరి నాగరాజు, భలగం రాజేశ్, మార్గం నవీన్, ఉరుమట్ల నర్సయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల 'బడిబాట'

- ఇంటింటికీ తిరుగుతున్న టీచర్లు
- బడీడు పిల్లల గుర్తింపు
- ప్రవేశాల పెంపే లక్ష్యం



రాయికల్‌లో ఇంటిబాట పట్టిన ఉపాధ్యాయులు

రాయికల్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 6 నుంచి బడిబాట కార్యక్రమం ప్రారంభమైన విషయం తెల్సిందే. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఇంటిబాట పట్టారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు వచ్చేలా ప్రోత్సహిస్తున్నారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండడంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు గ్రామాల్లో విద్యార్థుల అడ్మిషన్ల కోసం ఇంటిబాట పడుతున్నారు.

ఈనెల 6 నుంచి 19వ తేదీ వరకు రోజువారి కార్యక్రమాలు

బడిబాటలో భాగంగా బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు.. తల్లిదండ్రులను చైతన్యవంతులను చేసేందుకు ఈనెల 6 నుంచి 19వ తేదీ వరకు కార్యక్రమాలు రూపొందించారు. 11న ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులపై సమీక్ష, 12న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంల పంపిణీ, 13న సామూహిక అక్షరాభ్యాసం, బాల సభల నిర్వహణ, 16న తరగతుల అలంకరణ, 17న విద్యా దినోత్సవం, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన, 18న తల్లిదండ్రులు, స్థానికులకు డిజిటలీకరణ, ఏఐ బోధనను చూపించడం, 19న బడిబాట ముగింపు కార్యక్రమాల్లో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు.

మండలంలో 692 చిన్నారుల గుర్తింపు

రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని 32 గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్లు నిండిన వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు 692 మంది చిన్నారులను గుర్తించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివిన 1064 మంది విద్యార్థులను మళ్లీ తిరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్నారు. వీరందరినీ సమీప ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు చేయించి ప్రవేశాల పెంపే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది. పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నాం. తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి.

– ఎంఈవో రాఘవులు



మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంలోని ఎస్సారెస్పీ ఉపకాల్వలు పిచ్చిమొక్కలతో నిండి అధ్వానంగా మారాయి. వాటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయాయి. కాకతీయ కాల్వ నుంచి డీ–34 డిస్ట్రిబ్యూటరీ ఉపకాల్వ ద్వారా పంటలకు సాగునీరు అందిస్తున్నారు. ఉపకాల్వలు అధ్వానంగా ఉండడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు సక్రమంగా అందడంలేదని రైతులు చెబుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
దేవానంద్, ఇరిగేషన్ డీఈఈ, ఇబ్రహీంపట్నం సబ్‌డివిజన్ సెల్:9490011210

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాల: జగిత్యాల బల్దియాలో చేపడుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం 40వ వార్డులో రూ.20 లక్షలతో చేపట్టిన బీటీరోడ్డు పనులను ప్రారంభించారు. 40వ వార్డులో రూ.2 కోట్లతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమన్నారు. పారిశుధ్యాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎంపీ అర్వింద్‌తో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ స్పందన, మున్సిపల్ మాజీ చైర్మన్లు జ్యోతి, గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు శివకేసరిబాబు, నగేశ్, కొత్త ప్రతాప్, డీఈ నాగేశ్వర్, ఏఈ చరణ్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

మేడిపల్లి: భీమారం మండల కేంద్రంలో మంగళవారం శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

బస్‌పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి



డిప్యూటీ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జగిత్యాలటౌన్: ప్రభుత్వం బస్‌పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంద రాకేష్ డిమాండ్ చేశారు. 20శాతం పెంచిన బస్‌పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ ఏబీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్ జగదీశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఓ వైపు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల కాక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే మరోవైపు బస్‌పాస్ చార్జీలు పెంచడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. మారుమూల గ్రామాలకు బస్సులు నడిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు మహేశ్, సులేమాన్, సేహాల్, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్‌కార్మికుల పిల్లలకు గురుకులంలో అడ్మిషన్ ఇవ్వాలి



జగిత్యాలరూరల్: గల్ఫ్‌లో ఉన్న కార్మికుల పిల్లలకు గురుకులాల్లో అడ్మిషన్లు ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో స్టేట్ ఎన్‌ఆర్‌ఐ కమిటీ చైర్మన్ మంద భీంరెడ్డి, కమిటీ సభ్యులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 205 ప్రకారం ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



ప్రతిభాపురస్కారాలతో గౌడ విద్యార్థులు

జగిత్యాలటౌన్: గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఎల్ గార్డెన్స్‌లో 70 మంది గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్, ప్రసన్న హరికృష్ణగౌడ్ అందించారు. టెన్త్, ఇంటర్‌లో 90 శాతానికి పైగా మార్కులు సాధించిన సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు సరైన లక్ష్యాన్ని ఎంచుకొని ప్రణాళికతో చదివితే అనుకున్నది సాధించగలరని అన్నారు. కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షుడు దుర్గపు రవీందర్‌గౌడ్, ఆర్డీవో పులి మధుసూదన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్యగౌడ్, కోశాధికారి గుర్రం సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

మంత్రి అడ్లూరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల రూరల్: రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుంతం రాజం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంతెన గంగనర్సయ్యలు మంగళవారం కలిశారు. శాలువా, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

నేడు విద్యుత్ వేదిక

మెట్‌పల్లి: పట్టణంలో బుధవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కారవేదిక, రెండో సీజీఆర్‌ఎఫ్ నిజామాబాద్ లోకల్ కోర్టును నిర్వహించనున్నట్లు మెట్‌పల్లి ఏడీఈ మనోహర్ తెలిపారు. రూరల్, టౌన్–1, 2 సెక్షన్లకు సంబంధించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంబంధిత ఫిర్యాదు చేయొచ్చన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

జగిత్యాల: ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ వారు 2025–26 సంవత్సరానికి గాను ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల చేసినట్లు డీఈవో రాము తెలిపారు. ఈనెల 12న నోటిఫికేషన్ విడుదల కానుందని, ఆగస్టు 12వ తేదీ వరకు అప్లికేషన్ ఫామ్స్ జారీ చేస్తారని, మీసేవ ద్వారా ఆగస్టు 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

జూనియర్ కళాశాలలో చేరండి

మేడిపల్లి: మండలకేంద్రంలో ప్రారంభమైన జూనియర్ కళాశాలను వినియోగించుకోవాలని కళాశాల అధ్యాపకులు, స్థానిక నాయకులు కోరారు. ఇటీవల పదో తరగతి పాసైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ కళాశాలలో చేరాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేశ్, మాజీ సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి మార్గం నవీన్ పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ మంజూరుచేయాలి

రాయికల్: మండలంలోని మైతాపూర్‌లో సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని కోరుతూ మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బుధవారం డెప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. మైతాపూర్‌కు సబ్‌స్టేషన్ మంజూరు చేయాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక

మల్లాపూర్: మాల మహార్ సేన మండల అధ్యక్షుడిగా పూలేరి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బోడ శేఖర్, ఉపాధ్యక్షులుగా ఉడుగుల గంగాధర్, దౌడ గంగనర్సయ్య, మద్దెల నరేశ్, ఈర రాజేందర్, కొంపల్లి రాజు, మ్యాకల మహేశ్, కార్యదర్శులుగా ద్యాగల నారాయణ, కోడిపెల్లి రాజేందర్, బక్కూరి చింతామణి, చింతల శ్రీనివాస్, వీర రవీందర్, ముఖ్య సలహాదారులుగా బిట్ల నరేశ్, పాలేపు దిలీప్, జేడీ ముత్యం, బోల్లం రాజు, ఎడ్ల సురేశ్, సోషల్ మీడియా ప్రతినిధిగా తలారి ప్రేమ్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

జ్యోతిదేవి సేవలు మరువలేనివి

మెట్‌పల్లి: మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతి సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం ఆమె జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర్, నాయకులు గంగారెడ్డి, ప్రణయ్, ప్రవీణ్, వంశీ, అజీమ్, హరికుమార్, వెంకటేశ్ తదితరులున్నారు.

చెక్కు అందజేత

రాయికల్: మండలంలోని జగన్నాథపూర్ గ్రామానికి చెందిన కుర్ర రాజం ఇటీవల మృతిచెందగా బుధవారం ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ రాజేందర్, రీజినల్ మేనేజర్ అనిల్, ఏజెన్సీ మేనేజర్ బూర్ల వివేకనంద పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే ఇల్లు నిర్మించాలి

సారంగాపూర్: ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇలు నిర్మించుకోవాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలు, వారు నిర్మించుకునే ఇంటి స్థలాలను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, లబ్ధిదారులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన రూరల్ సీఐ



జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ సీఐగా దామెర సుధాకర్ మంగళవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు.

ముగిసిన కూచిపూడి శిక్షణ

ధర్మపురి: పట్టణంలో వేసవి సందర్భంగా నిర్వహించిన కూచిపూడి నృత్య శిక్షణ మంగళవారంతో ముగిసింది. నాట్య కళాగురువు శివానీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వినాయక కౌత్వం, అన్నమాచార్య, రామదాసు కీర్తనలు, నమశివాయతే గీతాలకు శిక్షణ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు గోవర్దన్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో విద్యార్థుల సౌకర్యార్థం కూచిపూడి వంటి నృత్య ప్రదర్శనలు ఇవ్వడం బాగుందన్నారు. నృత్యప్రదర్శనలో శిక్షణ ఇచ్చిన శివానిని అభినందించారు.

అంగన్‌వాడీ అమ్మమాట



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ మహేశ్వరీ



వెల్లుల్లలో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

పెగడపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి 'అమ్మమాట– అంగన్‌వాడీ' బాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరీ, సుభద్రలు పేర్కొన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం ×అమ్మ మాట– అంగన్‌వాడీబాట¤ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, పూర్వప్రాథమిక విద్య, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

అంగన్‌వాడీల్లో చేర్పించాలి

కథలాపూర్: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కథలాపూర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమాదిబేగం సూచించారు. కథలాపూర్ మండలం సిరికొండలో మంగళవారం 'అమ్మ మాట అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించారు. టీచర్లు సోమలత, ప్రతిభ, సునంద, సువర్ణ పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్, మేధో వికాసం, కథలపై వివరించారు. మూడేళ్లు పైబడిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో మణెమ్మ, సూపర్‌వైజర్ షెమీమ్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాలరూరల్: రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి, సంగంపల్లి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ అరుణ్‌కుమార్, ఆర్‌ఐలు భూమయ్య, శంషోద్దీన్, సీనియర్ అసిస్టెంట్ గంగారాం, జూనియర్ అసిస్టెంట్లు నిరంజన్, జయ, రాజేందర్, అనిల్, శ్రీనివాస్, శ్రీలత, గంగరాజం, రాజేందర్, భాస్కర్ పాల్గొన్నారు.

రాయికల్ మండలంలో..

రాయికల్: రాయికల్ మండలం బోర్నపల్లి, కిష్టంపేట గ్రామాల్లో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను తహసీల్దార్ నాగార్జున స్వీకరించారు. ఆర్‌ఐ పద్మయ్య పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలో..

ఇబ్రహీంపట్నం: భూ సమస్యల పరిష్కారానికే భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ వరప్రసాద్ తెలిపారు. వర్షకొండ, వేములకుర్తిలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. వర్షకొండలో 102, వేములకుర్తిలో 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఆర్‌ఐలు రేవంత్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే సదస్సులు

మల్లాపూర్: భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులు కీలకమని తహసీల్దార్ రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ముత్యంపేట, రాఘవపేట గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమాలలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ రాజేశ్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, మాజీ సర్పంచ్ సయ్యద్ హైదర్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

మేడిపల్లి: కొండాపూర్, మన్నెగూడెం గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు పి. మునీందర్, రవికిరణ్, స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, ఆర్‌ఐ ప్రవీణ్, రాజారాం, ప్రవీణ్, రమేశ్ పాల్గొన్నారు

ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీలు



కేంద్రాన్ని పరిశీలిస్తున్న సంక్షేమాధికారి నరేశ్

రాయికల్: ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలున్నాయని జిల్లా సంక్షేమాధికారి నరేశ్ అన్నారు. మంగళవారం రాయికల్ మండలం కుమ్మరిపల్లి, రాయికల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రెండున్నర నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో మమత, సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, పద్మ, సుమలత, వనీత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ బాట

వెల్గటూర్ : అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించేందుకు మంగళవారం వెల్గటూర్‌లో అంగన్‌వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించారు. 3–6 ఏళ్ల పిల్లలను తప్పకుండా అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించాలని సూచించారు. సూపర్‌వైజర్ ఆండాళ్, పశువైద్యాధికారి శ్రీప్రియ, టీచర్లు మల్లీశ్వరి, శంకరమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దుర్గంధంగా మార్కెట్ పరిసరాలు



అపరిశుభ్రంగా కూరగాయల మార్కెట్

బుగ్గారం: నియోజకవర్గ కేంద్రంలోని సమీకృత మార్కెట్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. పట్టణంలోని పశువులు ఎక్కడపడితే అక్కడ మలమూత్రాలు విసర్జిస్తూ మార్కెట్ పరిసరాలను దుర్గంధ భరితంగా మారుస్తున్నాయి. దీంతో కూరగాయల అమ్మకందారులు, వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే మార్కెట్ పరిసరాలను శుభ్రం చేయడం పారిశుద్ధ్య కార్మికులకు సైతం తలనొప్పిగా మారింది. పట్టణంలో పశువులు తిరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.